




# పచ్చగా ఉంటే...

-బత్తుల వెంకట దుర్గాప్రసాదరావు

శ్రీనివాస్ వస్తున్నట్టు ఈ-మెయిల్ పెట్టాడు.

వాడు తెలిపిన ప్రకారం వెళ్లి వాడిని రిసీవ్ చేసుకున్నాను.

ఇద్దరం కారులో మా ఇంటికి వస్తున్నాం.

శ్రీనివాస్, నేను బాల్య స్నేహితులం. పదవ తరగతి వరకు కలిసి చదువుకున్నాం. ఆ తర్వాత వాడి నాన్నకు ట్రాన్స్‌ఫర్ కావడంతో వాడు వెళ్లిపోయాడు. ఉత్తరాలు, ఆ తర్వాత ఫోన్లు, ఆ తర్వాత మొబైల్, ఆ తర్వాత ఈ-మెయిల్‌లతో మేం ముచ్చటించుకుంటూనే ఉన్నాం ఇన్నాళ్లూ. ఈ మధ్య మేం పర్సనల్‌గా కలిసింది మూడే మూడుమార్లు. ఇప్పటి మా పర్సనల్ కలయిక నాల్గోది. మూడు, నాలుగు కలయికల మధ్య గ్యాప్ రమారమి ఒక పుష్కరం.

శ్రీనివాస్ పిజి, తర్వాత సింగపూర్ వెళ్లిపోయాడు - సుమారుగా పన్నెండేళ్ల క్రితం. సింగపూర్ నుండి తనింటికి వచ్చి, ఒక రోజు వ్యవధిలోనే నా దగ్గరకు వచ్చాడు.

ఇద్దరం మంచి చదువులే చదివాం. మంచిగా స్థిరపడ్డాం. మాకు పెళ్లిళ్లూ అయ్యాయి. పిల్లలూ ఉన్నారు.

'ఇక్కడ ప్రాంతాలు బాగా మారిపోయాయిరా. అన్నట్టు అప్పటి మన కాలనీ బాగా మారిపోయిందంటూ తెలిపావు. అది కూడా ఒక పెద్దాయన చలువతో అని తెలిపావు. ఆయన ఉన్నారా? ఆయనను కలవాలి రా' అన్నాడు శ్రీనివాస్ ఉత్సుకతగా.

నేను చిన్నగా నవ్వేశాను.

నిజమే, మేం కలిసి చదువుకున్న రోజుల్లో ఊరికి దూరంగా, తుప్పలు, పుట్టలు, ఎత్తుపల్లాల భూములు దాటిన తర్వాత మా కాలనీ ఉండేది. అప్పుడు ఒక భూస్వామి తన భూమిలో ఇల్లు కట్టుకున్నాడు తొలిసారిగా. పిమ్మట చౌకగా తన చుట్టూ భూములు అమ్మకానికి పెట్టాడు - ఇళ్ల కొరకు.

చాలామంది ఎగబ్రాకేరు. మా వాళ్లూ అలాగే ప్రాకి అక్కడ ఇళ్లు కట్టేశారు.

ఆ కాలనీ నుండి ఊరులోకి రావడం చాలా యాతనగా ఉండేది. తప్పక తిరిగేవాళ్లం. కుర్రవాళ్ళం కనుక మాకు కష్టమనిపించేది చాలా తక్కువ.

ఇప్పుడు ఆ కాలనీ ఊరులో కలిసిపోయింది. మధ్య ఇన్ని ఇళ్లే లేచాయి.

'అప్పటి ఆ కాలనీ మాత్రం బాగా మారిపోయిందిరా. నిజంగా చూసి తీరవలసిందే. అంతటి భాగ్యం ఆ పెద్దాయన మూలంగానే. ఆయన ఊరులోనే ఉన్నారు. కలుద్దాం' అన్నాను గొప్పగా.

'ఆయన గురించి వివరంగా తెలిపేవాడివి కాదు. ఇంతకీ ఎవరు ఆయన? ఏమిటి ఆయన గొప్ప' అడిగాడు శ్రీనివాస్.

* * *

ఆయన అప్పారావుగారు. స్కూలు మాస్టారుగా ఉద్యోగం చేసి రిటైరయ్యారు.

ఆ రోజుల్లో ఆ కాలనీలోని మీ ఇల్లును కొన్నది ఈ అప్పారావుగారి నాన్నగారే.

అప్పారావుగారు రిటైరయ్యాక ఆ ఇంటికి వచ్చి స్థిరపడ్డారు. అప్పటికీ ఆ కాలనీ అస్తవ్యస్తంగానే ఉండేది. కానీ కొత్తకొత్త ఇళ్లు మాత్రం చాలా కట్టబడ్డాయి.

ఒక రోజున - అప్పారావుగారు కాలనీలోని ఇంటింటికీ తిరిగి, ప్రతి ఇంటి ముందు ఒక మొక్క నాటమని కోరారు. ఎవరూ పట్టించుకోలేదు.

మరో రోజు - ఇంటింటి ముందు తనే ఒక్కొక్క మొక్క నాటి, 'కనీసం ఇళ్లు రోజూ పోయండి' అని కోరారు. చాలామంది దానిని ఖాతరు చెయ్యలేదు. చాలా మొక్కలు చచ్చిపోయాయి.

ఇంకో రోజు - చచ్చిన ఆ మొక్కల చోటున కొత్త మొక్కలు నాటి, నెలవారీ కూలీకి ఇద్దరు కుర్రవాళ్లను పెట్టి వాటికి నీళ్లు పోయించేవారు.

అన్ని మొక్కలు బతికి పెరిగేలా జాగ్రత్తలు తీసుకొనేవారు.

ఆయన పనిని హేళన చేసేవారే ఎక్కువగా అగుపించేవారు. కొందరు ఆయన మొహం మీదే ఛీదరించుకొనేవారు. ఇంటి ముందు ఆ మొక్కలు పెరిగి చెట్లు అయితే చెత్తాచెదారం చేరుతోందని అరిచేవారు కూడా.

'అలాగైతే ఆ చెత్తను నేనే తీయిస్తాను. దయచేసి మొక్కలు పెరగనీయండి. అవి చెట్లు అయితే మీకు, మనకు లాభమో, నష్టమో మీకే తెలుస్తోంది' అనేవారు ఆయన. కానీ ఆయన అంతరంగం ఏమిటో చెప్పేవారు కాదు.

నిజానికి ఆయన గొప్ప నెమ్మది మనిషి, మితభాషి.

అప్పటికి ఆయన చేష్టలు వింతగా ఉన్నా, ఇప్పుడు అవి గొప్పవిగా అందరికీ తెలియవస్తోంది.

ఆ చెట్లను ఇప్పుడు ఎవరికి వారం సంరక్షించుకుంటున్నాం అందరం - దినచర్యలో తొలిమెట్టుగా.

ఆ కాలనీ ఇప్పుడు అందరికీ ఆదర్శంగా అగుపిస్తోంది.

అక్కడ ఉన్న మాకు గర్వంగా ఉంది.

నా మేరకు నాకు, ఆ చెట్లు మూలంగానే ప్రశాంతత ఏర్పడుతోంది. చల్లదనం పుష్కలంగా అందుతోంది. కృత్రిమ వసతుల కంటే ఆ చెట్ల వసతి ఆరోగ్యకరంగా అనిపిస్తోంది.

నిజంగా ఆ చెట్ల వల్ల మా కాలనీలో వ్యాధుల శాతం గణనీయంగా తగ్గింది.

అక్కడ అందరం ఏ టెన్షన్స్ లేక హాయిగా ఉంటున్నామంటే కారణం 'ఆ చెట్లే'నని నా ప్రగాఢ నమ్మకం.

* * *

కారును కాలనీ ముందునే ఆపించాను. డ్రైవర్‌ని కారును ఇంటికి తీసుకువెళ్లమన్నాను - మేం దిగగానే.

నేను, శ్రీనివాస్‌ని నడిపించుకుంటూ ఆ కాలనీలోంచి మా ఇంటికి తీసుకువెళ్తున్నాను.

నడుస్తుండగా వాడి మొహం చూశాను చాలా మార్పు. నేను అనుకున్నట్టే వాడు ఆ కాలనీ వాతావరణాన్ని తనివితీరా అనుభవిస్తున్నాడు. ఆహ్లాదపడుతున్నాడు.

మా ఇంటి ముందు వచ్చి ఆగాను.

'ఇదే రా ఇల్లు' అన్నాను.

వాడు ట్రాన్స్‌లో నుండి బయటుపడినట్టు చలించాడు.

'అప్పుడే వచ్చేశామా?' అంటూ - చుట్టూ కలియ చూస్తూ.

'వండర్ రా. నాలో బడలిక పోయింది. ఏదో అనిర్వచనీయమైన హాయిగా ఉంది. శీతల ప్రాంతంలో ఉన్నట్టు ఉంది. ప్రతి ఇంటి ముందు ఏపైన చెట్టు, చుట్టూ చిక్కని పచ్చదనం... వావ్' అన్నాడు శ్రీనివాస్ నిండుగా.

'ఇంట్లోకి రా' అన్నాను చిన్నగా నవ్వుతూ.

'మొదట ఆ అప్పారావుగారిని కలవాలిరా' అన్నాడు శ్రీనివాస్ ఉత్సుకతగా.

నేను వాడిని ఆ ఇంటికి తీసుకువెళ్లాను. వారిని పరిచయం చేశాను.

శ్రీనివాస్ చెయ్యి చాచి, 'మీ పట్టుదలకు, కృషికి కంగ్రాట్స్' అన్నాడు.

ఆయన చెయ్యి ఇవ్వలేదు.

తన చెయ్యిని వెనుకకు తీసుకుంటూ, రెండు చేతులు జోడించి - 'చెట్ల పచ్చదనంలో ఇంటి గొప్పతనం ఉందా? ఆ ప్రాముఖ్యతను మీరు గుర్తించి, అందరికీ దానిని పంచడం దొడ్డ విషయం' అన్నాడు శ్రీనివాస్, అప్పారావుగారితో.

ఆ వెనువెంటనే దండకంలా ఆయనను పొగిడేస్తున్నాడు వాడు.

'పొగడ్తలకు నేను ఇంతా చెయ్యలేదు' అన్నారు



# ధర్మ సందేహాలు

**మధుర కృష్ణమూర్తి శాస్త్రి**

కె.వి.రామశర్మ, సాహిత్యశాస్త్రి

***ప్ర: వేదములందుగల విజ్ఞానాన్ని పురాణేతిహాసాల వల్ల తెలియదగినదని చాలా మంది పెద్దలు చెప్పగా విన్నాము. పురాణములపై స్థూలముగ వివరణ ఇప్పించండి.***

**జ:** పురాణములు 18 గలవు. 18 ఉప పురాణాలు కలవు. మహా పురాణాలను మూడుగా విభజించిరి. వానిలో

సాత్విక పురాణములు = విష్ణు, నారద, భాగవత, గరుడ, పద్మ, వారాహ, పురాణములు

రాజస పురాణములు = బ్రహ్మాండ, బ్రహ్మవైవర్త, మార్కండేయ, భవిష్య - వామన - బ్రహ్మ పురాణములు.

తామస పురాణములు = మత్స్య, కూర్మ లింగ, శివ, స్కంద, అగ్ని పురాణములు.

వీనిపై ప్రత్యేక చర్చ తెలియాలంటే ఇక్కడ చెప్పడం కష్టం. ముఖాముఖిగ తెలుసుకొనుట మంచిది. బ్రహ్మాండ సృష్టి, భౌతిక విజ్ఞానం, ఖగోళ విజ్ఞానం, భూమండల విభాగం ఇత్యాదులెన్నియో తెలుసుకొనతగినవి కలవు. మానవ జీవితము సార్థకము చేసుకొనుటకు తగిన ఉపాయాలెన్నో వర్ణింపబడినవి.

మేడూరి సుబ్బన్న, వెంకటాయపాలెం

***ప్ర: గ్రహణం పట్టిన నక్షత్రములో శుభ కార్యాలు చేయకూడదంటున్నారు.***

**జ:** గ్రహణము యొక్క భేదమును బట్టి కాల నియమము చెప్పబడింది. ఏ నక్షత్రంలో గ్రహణం సంపూర్ణంగా పడితే 6 మాసాలు, మూడున్నర గ్రహణం అయితే 3 మాసాలు, పాద (పావు వంతు) గ్రహణం అయితే 1 మాసము వరకు ఆ నక్షత్రంలో శుభకార్యాలు చేయకూడదు. ఉదాహరణకు శ్రవణంలో సంపూర్ణ గ్రహణం పడితే తరువాత 6 మాసాల వరకు శ్రవణములో శుభములు చేయరాదు. ఇట్లే ఇతరములు. గ్రహించవలెను.

పి.శ్రీరామమూర్తి, విశాఖపట్నం

***ప్ర: ఈ రోజులలో ప్రతివారు వారివారి గ్రహస్థితి దోషాలకు శాంతులను కోరుతున్నారు. ఇంతేకాక కాలసర్ప యోగానికి శాంతులు చేయించుకోండని విశేష ప్రచారం చేస్తున్నారు. ప్రతి జాతకునకు ఏదో ఒక కాల సర్ప యోగం పట్టిందంటున్నారు. మా కుటుంబాన్ని కాలసర్ప యోగం పీడిస్తోందని అంటున్నారు. ఏమి చేయమంటారు.***

**జ:** గ్రహశాంతులు ఆయా దుష్ట గ్రహస్థితినిబట్టి నిర్ణయిస్తారు. ప్రతి నిత్యము వారివారి ఆచార ధర్మాలను బట్టి 1.శివసహస్ర నామం 2.విష్ణు సహస్ర నామం 3.సూర్య సహస్ర నామం 4.దుర్గా సహస్ర నామం వంటివి ఉదయం 6 గంటల నుండి 8 గంటలలోపున నిష్ఠతో చేసినచో సర్వారిష్టములు తొలగును. సాయంత్రం 6 నుండి 7 లోపున ప్రతి నిత్యం శివాలయంగాని, విష్ణ్వాలయంగాని వెళ్లి దేవతా దర్శనం చేసుకోండి. కాలసర్ప యోగం జాతకాల మీద పని చేయదు. దేశారిష్ట యోగంగా చెప్పబడింది. భయపడే పనిలేదు.

*

ఈ శీర్షికలో ఆచారాలు, సంప్రదాయాలు, జ్యోతిషం, వాస్తు, ఆధ్యాత్మిక విషయాలపై ప్రశ్నలు అడగవచ్చు. ఈ కింది కూపన్‌లో రాసే ప్రశ్నలకు మాత్రమే సమాధాన మిస్తారు.

## ధర్మసందేహాలు

**పేరు:**.............................................................**ఊరు**..................

**చిరునామా**..................................................

...........................................................................

**ప్రశ్న:**................................................

.....................................................

...........................................................................

**ప్రశ్నలు పంపాల్సిన చిరునామా :**

**ఎడిటర్ ,**

**ఆదివారం అనుబంధం, ఆంధ్రభూమి దినపత్రిక,**

**36 సరోజినీదేవీ రోడ్, సికిందరాబాద్-500003**

అప్పారావుగారు కాసింత చిరాకుగానే - వాడికి అడ్డు పడి.

శ్రీనివాస్ ఠక్కున మాటలు ఆపేశాడు.

నిజమే, అప్పారావుగారు పొగడ్తలను సహించరు. టీవీ వాళ్లను, పేపరు వాళ్లను, ప్రభుత్వం వారిని అప్పారావుగారు కటువుగానే పంపించేశారు. వీళ్లైతే తనలా వాళ్లనీ నడుచుకోమని సలహా కూడా ఇచ్చారు. ఇది శ్రీనివాస్‌కి నేను తెలిపి ఉండలేదు.

శ్రీనివాస్ ఇంకా ఏదో అనబోతున్నాడు.

'ఇదంతా నా స్వార్థం కోసమే...' అన్నారు అప్పారావుగారు సడెన్‌గా.

'స్వార్థమా?' శ్రీనివాస్‌తో నేనూ గొంతు కలిపి అన్నాను కోరస్‌గా.

అగ్గి, 'నయం కాని జబ్బు నాలో నుంచి బయటపడింది ఒక రోజున. ఆ జబ్బుకు కారణం 'వాతావరణ కాలుష్యమే' అని తేల్చాబడింది. అకాల మరణం నాకు తప్పదని తేల్చేశారు.

క్లాసు పాఠాలతో పరిసరాలు, పర్యావరణాల గొప్పతనం వాటి పరిరక్షణలు వల్లించే నాకు, అప్పటికి వాటిని ఆచరణలో పెట్టాలని అవగతమైంది.

అదే సమయాన నేను ఇక్కడకు వచ్చేయడం జరిగింది.

ప్రకృతిలోని కాలుష్యాన్ని నేను రూపుమాపాలంటే నా చోటు ఒక్కటే చాలదు, నా చుట్టూ పరిసరాలన్నీ కాలుష్యరహితమవ్వాలి. అందుకే నా ఇంటి ముందే కాదు, నా చుట్టూ ఉన్న ఇళ్ల ముందు కూడా చెట్లు నిలిచేలా పనిచేశాను.

'చెట్ల పచ్చదనంలో ఇంటి గొప్పతనం ఉందా? ఆ ప్రాముఖ్యతను మీరు గుర్తించి, అందరికీ దానిని పంచడం దొడ్డైన విషయం'



ఓరల్‌గా చూస్తే వినేవారు కరువయ్యారు అప్పటిలో. ఐనా నేను నిరుత్సాహపడలేదు. ఓర్మితో వ్యవహరించాను.

ఫలితం వచ్చింది.

నా అకాల మరణం మసకయ్యింది.

లాభం అందరికీ ఉన్నా ఇది 'నా స్వార్థమే' అని అప్పుడప్పుడూ తోస్తోంది' చెప్పారు ఆయన.

'అందరికీ మేలు చేశారు, చూపారు మీరు. ఇది గుర్తించలేక పోతున్నవారే స్వార్థపరులు. ఎందుకంటే పచ్చగా ఉంటే ఓర్వలేనివారే మనలో ఎక్కువ. వాళ్ళే సిసలైన స్వార్థపరులు' అంటూ.

'సార్, నా అధిక వాగుడుతో మిమ్మల్ని బాధించాను. క్షమించండి' అన్నాడు శ్రీనివాస్ వినయంగా.

నేను చిన్నగా తలాడించాను.

అప్పారావుగారు శ్రీనివాస్‌తో ఏదో చెప్పబోతున్నారు.

ఆయన ఏం చెప్తారో నాకు తెలుసు.

అప్పారావుగారు నిజమైన మేలుకోరే మనిషి. స్వప్రయోజనంలో సామాజిక ప్రయోజనాన్నీ ఆశించడం అసామాన్యం, అపూర్వం. కాదా?

★


**రచయిత చిరునామా**

**బత్తుల వెంకట దుర్గాప్రసాదరావ**

**14-7-2, హెడ్‌పోస్టాఫీస్ స్ట్రీట్**

**పార్వతీపురం, - 535 501.**

**విజయనగరం**